:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

శ్రీ తూము నరసింహదాసు సంకీర్తన – 10.08.2021 :: గానం : శ్రీ నేమాని పార్థసారథి

**01.** పల్లవి : ఇంచుకైన నభిమానము లేదా యిది సమయము గాదా ।
కొంచెపు జనులిటు వంచనసేయ సహించియుండుట వాదా, రామ ॥ ॥ ఇంచుకైన ॥

**02.** చరణం : పంచశరుని గన్న పరమపురుష నీదు ప్రాపు నమ్మినజనుల ।
వంచనఁ జేసినఁ గొంచె మెవ్వారిదో ।
యెంచి చూడగరాదా, మర్యాద ॥ ॥ ఇంచుకైన ॥

**03.** చరణం : ఉదరపోషణకు నీవిధముల జనుల నే నొదిగి వేడవలెనా ।
సదయమతివి నన్ను సాకిప్రోవ నీ ।
హృదయముననను దోచలేదా తరిగాదా ॥ ॥ ఇంచుకైన ॥

**04.** చరణం : సొగసుగ శ్రీ భద్రగిరియందుఁ నెలకొన్న బిగువా లేకను నగవా ।
తగవా శ్రీ నరసింహ దాసునిఁ బ్రోవఁ ।
దగవా యోహో రాఘవా, యిట లేవా ॥ ॥ ఇంచుకైన ॥

\- - -


:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

శ్రీ తూము నరసింహదాసు సంకీర్తన – 10.08.2021 :: గానం : శ్రీ నేమాని పార్థసారథి

**01.** పల్లవి : ఇంచుకైన నభిమానము లేదా యిది సమయము గాదా ।
కొంచెపు జనులిటు వంచనసేయ సహించియుండుట వాదా, రామ ॥ ॥ ఇంచుకైన ॥

**02.** చరణం : పంచశరుని గన్న పరమపురుష నీదు ప్రాపు నమ్మినజనుల ।
వంచనఁ జేసినఁ గొంచె మెవ్వారిదో ।
యెంచి చూడగరాదా, మర్యాద ॥ ॥ ఇంచుకైన ॥

**03.** చరణం : ఉదరపోషణకు నీవిధముల జనుల నే నొదిగి వేడవలెనా ।
సదయమతివి నన్ను సాకిప్రోవ నీ ।
హృదయముననను దోచలేదా తరిగాదా ॥ ॥ ఇంచుకైన ॥

**04.** చరణం : సొగసుగ శ్రీ భద్రగిరియందుఁ నెలకొన్న బిగువా లేకను నగవా ।
తగవా శ్రీ నరసింహ దాసునిఁ బ్రోవఁ ।
దగవా యోహో రాఘవా, యిట లేవా ॥ ॥ ఇంచుకైన ॥

\- - -